అంగన్‌వాడీలతో పెన్షన్ పంపిణీ తగదు

ప్రజాశక్తి-కాకినాడ

పెన్షన్ పంపిణీ బాధ్యతల నుంఛఆ అంగన్వాడీలను మినహాయించాలని ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ డిమాండ్ చేసింది. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ చంద్రావతి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా పరిధిలోని కొన్ని మండలాల్లో అంగన్వాడీ వర్కర్స్ ఎకౌంట్‌లలో పెన్షన్ ఎమౌంట్ వేస్తాము, వారే పంపిణీ చేయాలని అధికారులు చెప్పారని తెలిపారు. గ్రామాల్లో పట్టణాల్లో అంగన్వాడీ పరిధిలో పెన్షన్ దారులు ఎవరో తెలియకపోతే సహాయకారిగా ఉండి తెలియజేస్తాము తప్ప పెన్షన్ ఎమౌంట్ అంగన్వాడీల చేతికి ఇచ్చే పని చేయవద్దని విజ్ఞప్తి చేశారు. తమ విధులు కాకపోయినా పెన్షన్‌లకు సహకరిస్తున్నామని తెలిపారు.

ఇక మద్యం ఏరులే...

- వచ్చే నెల నుంచి నూతన మద్యం పాలసీ
- ప్రైయివేటు చేతికి అమ్మకాలు
- గత ప్రభుత్వం బాటలోనే కూటమి సర్కారు
- రాత్రి 10 గంటల వరకు పని వేళల పెంపు
- విచ్చలవిడి విక్రయాలకు అవకాశం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీని తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ప్రభుత్వ అధీనంలో మద్యం అమ్మకాలు జరగ్గా ఇక నుంచి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో విక్రయాలు జరగనున్నాయి. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యాన్ని తక్కువ ధరకే సరఫరా చేస్తామని పాలక పెద్దలు ఎన్నికల ముంగిట వివిధ సందర్భాల్లో హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే వచ్చే నెల నుంచి నూతన మద్యం పాలసీను అమల్లోకి తీసుకొస్తున్నారు. దీనిలో భాగంగా ఇక నుంచి మద్యం ఏరులై పారే అవకాశం ఉందని మహిళా సంఘాలు, ప్రజా సంఘాల నేతలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ముఖ్యమంత్రి జగన్ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యపానాన్ని నిషేధిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని, విచ్చలవిడిగా నాసిరకం మద్యం అమ్ముతూ సారా వ్యాపారిలా మారిపోయారని జిల్లాలో జరిగిన ఎన్నిక సభల్లో అనేకసార్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు. రూ.41 వేల కోట్లను మద్యం ద్వారా అక్రమంగా సంపాదించారని ఆరోపణలు చేశారు. ఇప్పుడు పాలక పగ్గాలు చేపట్టిన తర్వాత ఇదే మద్యంపై వ్యాపారం సాగించడానికి కూటమి నేతలు సిద్ధ పడడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వచ్చే నెల రెండో వారం నుంచి నూతన మద్యం పాలసీ అమల్లోకి రానుంది. ప్రస్తుతమున్న షాపులకు 10 శాతం షాపులు పెంచే అవకాశం ఉందని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం కాకినాడ జిల్లాలో 154 ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉండగా 19 బార్లు నడుస్తున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో 130 షాపులు, 25 బార్లు, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 150 దుకాణాలు, 10 బార్లు ఉన్నాయి. ఇక నుంచి ప్రైవేటు వ్యక్తులే అమ్మకాలు సాగిస్తారు. లాటరీ పద్ధతి ద్వారా షాపులు కేటాయిస్తారు. గడువు రెండు సంవత్సరాలుగా నిర్ణయించే అవకాశం ఉంది. 10 శాతం మద్యం షాపుల్లో రిజర్వేషన్ కల్పిస్తారు. ఒక మద్యం షాపు సంవత్సర కాలం లైసెన్స్ రుసుము జనాభా జనాభా ప్రాతిపదికన రూ.50 లక్షల నుంచి రూ.85 లక్షలు ఉంటుంది. సంవత్సరం తరువాత రెండో సంవత్సరం లైసెన్స్ రుసుముపై 10 శాతం పెంచే అవకాశం ఉంది. ఇలా ఆదాయాన్ని పెంచుకునే పాలసీను రూపొందించారు. ప్రస్తుతం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ నడుస్తున్నాయి. ఇక నుంచి ఉదయం 10గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉండనున్నాయి. కాకినాడ జిల్లాలో మొత్తం 171 షాపులకు రిజర్వ్‌డ్ 17, అన్ రిజర్వ్‌డ్ 154 షాపులు, తూర్పు గోదావరి జిల్లాలో 146 షాపులకు రిజర్వ్‌డ్ 16, అన్ రిజర్వ్‌డ్ 130, కోనసీమ జిల్లాలో 169 షాపులకు రిజర్వ్‌డ్19, అన్ రిజర్వ్‌డ్ 150 షాపులు ఉన్నాయి.



విచ్చలవిడి అమ్మకాలకు అవకాశం

గత సర్కారు దశల వారీగా మద్య నిషేధం అమలు చేస్తామని మాట తప్పింది. ప్రభుత్వమే దుకాణాలు నిర్వహించింది. సమయపాలన పాటించింది. కొన్ని రోజుల తర్వాత బెల్ట్ షాపులను గాలికొదిలేసింది. విచ్చలవిడిగా మద్యం నేటికీ ఎక్కడబడితే అక్కడ దొరుకుతోంది. వచ్చే నెల నుంచి ప్రైవేటు వ్యక్తులే మద్యం విక్రయాలు చేపట్టనున్న నేపథ్యంలో విచ్చలవిడిగా ఎక్కడ బడితే అక్కడ మద్యం దొరికే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు ధరలు తగ్గించడంతో బాటు నాణ్యమైన సరుకు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో మందు బాబులు ఇష్టారాజ్యంగా సేవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ చంద్రబాబు ప్రభుత్వం మద్యం అమ్మకాలను ప్రధాన ఆదాయ వనరుగా భావించారు. మద్యాన్ని ఏరులై పారించారనే విమర్శలు న్నాయి. ఎక్కడబడితే మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారనే విమర్శలు కూడా వచ్చాయి. షాపులకు అను బంధంగా పర్మిట్ రూములకు అనుమతులు కల్పించింది. బెల్ట్ షాపుల్లో అమ్మకాలకు పరోక్షంగా మద్దతు పలికింది. తాగునీరు దొరకని ప్రదేశాల్లో సైతం మద్యం ఏరులై పారింది. నాడు మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి అడ్డగోలుగా నిబంధనలను తుంగలోకి తొక్కారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే అమ్మకాలు జరపాల్సి ఉన్నా పలు చోట్ల తెల్లవార్లూ అమ్మకాలు జరిపేవారు. కొన్ని చోట్లయితే రాత్రి 12 అయినా సరే షాపులను తెరిచే ఉంచేవారు. మూసివేసినా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి విక్రయాలు జరిపేవారు. బాటిల్‌పై రూ.5 నుండి 10 వరకూ పెంచి ఎంఆర్‌పి ధరలను విస్మరించేవారు. అయితే ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులు తమ ఇష్టారాజ్యంగా అమ్మకాలు జరిపే అవకాశం ఉంది. అధికారులకు భారీగా ముడుపులు అప్పజెప్పి పెద్ద ఎత్తున వ్యాపారం సాగించేందుకు సిద్ధ పడుతున్నారు. కూటమి నేతల అండదండలతో షాపులను దక్కించుకునేందుకు ఇప్పటికే కొందరు పావులు కదుపుతున్నారు. పెద్ద స్థాయిలో వ్యాపారాలు జరిపి జేబులు నింపుకునే విధంగా రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిబంధనల ప్రకారం విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మద్యాన్ని నియంత్రించాలి

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటడమే బాధ్యతగా ప్రభుత్వం మద్యాన్ని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలి. నాణ్యమైన మద్యం అంటూ కూటమి ప్రభుత్వం చెప్పుకొస్తోంది. నాణ్యమైన మద్యం ప్రజల ప్రాణాలు తీయదా.? తాగి ఇల్లూ ఒల్లూ గుల్ల చేసుకోవడమే గాక కుటుంబంలో భార్యాబిడ్డల హింసకు, అత్యాచారాలకు కారణమవుతున్న మద్యాన్ని అరికట్టాల్సిన, నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి.

- సిహెచ్.రమణి, ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి.

మద్య పానాన్ని నిషేధించాలి

గత ప్రభుత్వాలు మద్యపానాన్ని పెంచి పోషించాయి. సామాన్యుల ప్రాణాలను బలిగొంటున్న మద్యాన్ని ప్రభుత్వం ప్రధాన ఆదాయ వనరుగా భావించడం సరికాదు. మద్య నిషేధాన్ని క్రమంగా అమలు చేస్తామని గతంలో పాలకులు ప్రకటనలు ఇచ్చినా అమలు కాలేదు. కూటమి ప్రభుత్వం మద్యాన్ని నియంత్రించి నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాలి.

-ఎన్.సూర్యనారాయణ, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్

స్టాంప్‌డ్యూటీ నిధుల విడుదలకు కృషి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్



ఎంపీకి వినతిపత్రం ఇస్తున్న రత్నప్రసాద్ తదితరులు

కాకినాడ రూరల్ మండలంలోని పలు మేజర్ పంచాయతీలకు స్టాంప్ డ్యూటీ నిధుల విడుదల విషయాన్ని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి నిధుల విడుదలకు కృషి చేస్తానని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ తదితరులు ఎంపీకి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చాలా గ్రామాలకు స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల కావడం లేదని అన్నారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ గతంలో రమణయ్యపేట పంచాయతీ ఆర్థిక సంఘం నిధులు, స్టాంప్ డ్యూటీ, ఇంటి పన్నులు, బిల్డింగు నిర్మాణ ఫీజులు తదితర నిధులతో ఆర్థికంగా పటిష్టంగా ఉండి ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతుండేవన్నారు. కానీ ఇటీవల పంచాయతీలో పారిశుధ్య కార్మికులకు, తాత్కాలిక సిబ్బందికి కూడా జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. పంచాయతీ ఎన్నికలు జరపకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయని అన్నారు. ఏటా రూ.2.5 కోట్లు ఆర్థిక సంఘ నిధులు కోల్పోయామన్నారు. 2022 నుండి స్టాంప్ డ్యూటీని కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని అన్నారు. 300 చదరపు మీటర్లకు పైన నిర్మించే భవనాల ఫీజులను కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వసూలు చేస్తుందని అందులో పంచాయతీకి రావలసిన వాటా కూడా విడుదల కావడం లేదని అన్నారు. చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఎస్.శ్రీనగేష్, రాజా, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్, చోరీలపై ఆందోళన

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న స్థానికులు

మద్యం, గంజాయి, డ్రగ్స్ కేసులు, ఇళ్ళలో దొంగతనాలు విపరీతంగా పెరిగడంతో ప్రశాంతంగా జీవించ లేకపోతున్నారని జయప్రకాష్ నారాయణ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు జోగా అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అప్పారావు మాట్లాడారు. తూరంగిలో పాలిటెక్నిక్ ఎంఎస్ఎన్ కళాశాల, హైస్కూల్‌లో చదువుతున్న వేలాది విద్యార్థులకు నిలయమైన ఈ ప్రాంతంలో విచ్చల విడిగా ఈ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా అధికారులు వీటిని నివారించక పోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విచ్చల విడిగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం, గంజాయి డ్రగ్స్ సేవిస్తున్నారని తెలిపారు. ఆ రోడ్డులో వెళ్లే మహిళలపై గతంలో దాడి కూడా చేశారని ఆయన గుర్తుచేశారు. తూరంగి శ్మశానం చుట్టూ తెల్లవార్లూ మద్యం సేవిస్తూ పెద్దపెద్ద కేకలతో చుట్టుపక్కల వారిని భయభ్రాంతులను చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలెట టి.స్వామి నాయకర్, సెక్రటరీ డి.నాగబాబు, నందికోళ్ల రమేష్, కాళ్ల గోపాలస్వామి, బంగారం, కిరణ్, కె.తాతబ్బాయి, సిహెచ్.అజయ్ కుమార్, కార్తీక్, ప్రసాద్, సత్యనారాయణ, రమణ పాల్గొన్నారు.

ఆదిత్య ఆధ్వర్యాన ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య ఫార్మసీ కాలేజ్, రాజమండ్రి డెల్టా హాస్పిటల్స్ సంయుక్తంగా మండలంలోని మల్లేపల్లిలోఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సతీష్ కుమార్ తెలిపారు. 250 మందికిపైగా గ్రామస్తుకు వైద్య శిబిరంలో ఇసిజి, రక్తపోటు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు, బిఎంఐ కొలతలు, స్త్రీ రోగ, సాధారణ వైద్య సలహాలు, అవసరమైన వారికి ఉచిత మందులు అందించారు. గ్రామ అధ్యక్షురాలు బి.వరలక్ష్మి గంగరాజు, హెచ్ఎం జిఎస్.మాధురి ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు, ఆదిత్య విద్యాసంస్థల ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి, ఆదిత్య ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.సతీష్ కుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్, డెల్టా హాస్పిటల్ మేనేజ్‌మెంట్, డెల్టా హాస్పిటల్ డిజిఎం శివప్రసాద్, రుద్ర, డాక్టర్లు కెఎల్.నరసింహారెడ్డి, ఎం.కిరణ్మయి సాయికి కృతజ్ఞతలు తెలిపారు.

30న దేశవ్యాప్త సమ్మె కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

సమాన పనికి సమాన వేతనం, మినిమమ్ టైం స్కేల్, రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 30న దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. సిఐటియు మండల అధ్యక్షుడు గడిగట్ల సత్తిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో వైసిపి, నేడు టిడిపి ప్రభుత్వాలు రెండూ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వర్కర్లకు అన్యాయం చేశాయన్నారు. గతంలో కార్మికులు చేసిన పోరాటం ఫలితంగానే అనేక హక్కులు కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వర్కర్లు సాధించుకోగలిగారన్నారు. మరిన్ని హక్కులు సాధించుకోవడానికి పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్, సిఐటియు నాయకులు వడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

వరద బాధితులకు శ్రీ ప్రకాష్ సాయం

ప్రజాశక్తి -పెద్దాపురం

రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన భాధితుల సహాయార్థం పెద్దాపురం రామారావు పేటలోని శ్రీ పకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయ్ ప్రకాష్ రూ.10 లక్షలు సహాయాన్ని అందజేశారు. శ్రీప్రకాష్ విద్యా సంస్థల తరపున వరద బాధితులకు అండగా ఉంటూ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.పది లక్షల చెక్కును ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అందించారు. వరద భాధితుల సహాయార్థం సహాయాన్ని అందించిన శ్రీ ప్రకాష్ డైరెక్టర్ విజయ్ ప్రకాష్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. మరిన్ని సేవాల కార్యక్రమాలు చేయాలని సూచించారు.

కార్టూ'నిజం'



నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులలో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల సామర్లకోట పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని ట్రాన్స్ కో ఇఇ ఎవిఎన్‌డిఎస్ ప్రభాకర్ తెలిపారు. సామర్లకోట 33/11 కెవి సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా సామర్లకోట నుంచి వచ్చే 11 కెవి ఫీడర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. దీని ప్రభావంతో సామర్లకోట పట్టణం అంతటా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

30న మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి-కాజులూరు

ఈ నెల 30న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ సి.నాగేశ్వర శర్మ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ నాగేశ్వర శర్మ విలేకరులతో మాట్లాడారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పంచాయితీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులతో ఎంపిపి మాత భారతీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

విద్యా వాలంటీర్లకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -సామర్లకోట

ఎస్.కొత్తూరు, పెద్దపులి చెరువు పరిసర ప్రాంతాల్లో పాఠశాల వయస్సు గలిగిన 21 మంది బడి బయట పిల్లల విద్యా భోదన కోసం ఎడ్యుకేషన్ వాలంటీర్ ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఎంఇఒ-2 పి.పుల్లయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వలస కుటుంబాల్లో పిల్లల సామర్థ్యాలను పెంపొందించి వారి వయస్సుకు తగ్గ తరగతిలో మెయిన్ స్ట్రీమ్ చేసేందుకు డిగ్రీతో పాటు బిఇడి లేదా ఇంటర్, డిఇడి అర్హత గలిగిన అభ్యర్థులు 28వ తేదీ శుక్రవారంలోగా వారి బయో డేటాతో పాటు సర్టిఫికేట్‌లను మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఎన్ఆర్ఎస్‌టిసి టీచర్ ఎడ్యుకేషన్ వాలంటీర్ కాల పరిధి ఫిబ్రవరి 2025 వరకు నిర్వహిస్తామని, టీచర్ ఎడ్యుకేషన్ వాలంటీర్ నెలకు రూ.10 వేల గౌరవ వేతనం చెల్లిస్తామని తెలిపారు.

మెప్మా ఆధ్వర్యాన చేతి వృత్తుల స్టాల్స్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మహిళా సాధికారత, మారుతున్న ఆధునిక సమాజంలో కుటుంబ సమాజాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని టిడిపి నేత బొదిరెడ్డి గోపాలకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన ఏలేశ్వరంలో ఏర్పాటు మెప్మా ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన చేతి వత్తుల స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ ఉన్నతికి పురుషులతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. అర్బన్ ప్రాంతాల్లో మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని కుటీర పరిశ్రమలు ప్రారంభించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు మూది నారాయణస్వామి, ఆస్పత్రి అభివద్ధి కమిటీ కో-చైర్మన్ జొన్నాడ వీరబాబు, కౌన్సిలర్లు ఎండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, మామిడి శ్రీను, మెప్మా టిఎంసి సాయికుమార్, ఉన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

మన ఇంటి చుట్టూ ఉన్న వాతావరణం, పరిసరాలు మన జీవితాన్ని ప్రభావితం చేస్తాయని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఫార్మసిస్ట్ ముఖ్య అధికారి ఎస్.ప్రభుదాస్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పర్యావరణం- ఆరోగ్యం మధ్య పరస్పర సంబంధంపై అవగాహన పెంచడం దినోత్సవ లక్ష్యమని అన్నారు. పర్యావరణం, గాలి, నీరు, ఆహారం వ్యాధులకు కారణమన్నారు. తాగే నీరు, వాయు కాలుష్యం, ఆహార భద్రత, వ్యర్థాల నిర్వహణ వంటి సమస్యలను పరిష్కరించడం ప్రజారోగ్యానికి చాలా ముఖ్యమని అన్నారు. ఇందుకుగాను కాలుష్యాన్ని నివారించాలని, చెట్లను అధికంగా పెంచాలని, స్వచ్ఛమైన గాలిని పీల్చాలని, వాహనాల ఉద్గారాలను నియంత్రించాలని, విద్యుత్ వాహనాలను ప్రోత్సహించాలని, పర్యావరణాన్ని పెంపొందించాలని, పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ప్రభుదాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, రవిశంకర్ పట్నాయక్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, రాజా పాల్గొన్నారు.

వంద రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పాలన

వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన అందించినట్టు పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి-పెద్దాపురం, అన్నవరం, కాకినాడ రూరల్, కరప

పెద్దాపురం సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

వంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ప్రజా సంక్షేమ పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వానిదని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. పట్టణంలోని 25వ వార్డులోని ముప్పన సోమరాజు వీర్రాజు కళ్యాణ మండపంలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చినరాజప్ప, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు మాట్లాడారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ఒకేసారి వెయ్యి పెంచి నాలుగు వేలు చేయడమే కాక హామీ ఇచ్చిన మేరకు రూ.మూడు వేలతో కలసి రూ.ఏడు వేలు మొదటి నెల ఒకటవ తారీఖునే ఇచ్చామన్నారు. దీపావళికి ఉచిత సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామని, తొందరలోనే స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు నూతన బస్సులు కొనుగోలు చేస్తున్నామని, సంక్రాంతికి తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, తహశాల్దార్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఆగవని తుని ఎంఎల్ఎ యనమల దివ్య అన్నారు. తొండంగి మండలం శృంగవక్షం, అద్దరిపేట, ఎల్లయ్యపేట, గొల్ల ముసలయ్యపేటలో ఎంఎల్ఎ దివ్య, యనమల రాజేష్, కూటమి నాయకులతో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ఆరా తీశారు.

కాకినాడ రూరల్ టిడిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి నియోజకవర్గంలోని గురజనాపల్లి, కాకినాడ రూరల్ 49వ డివిజన్లలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, నాయకులతో కలిసి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో చేసిన మంచి పనుల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందిస్తూ ఇంటింటికీ స్టిక్కర్‌లను అంటించారు.

మిల్లర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-కాకినాడ

సంక్షోభంలో ఉన్న రైస్ మిల్లర్లను ఆదుకుని వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప హామీ ఇచ్చారు. గురువారం కాకినాడలోని జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ హాల్లో రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన వల్లూరి సూర్యప్రకాశరావు అభినందన సభలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గతంలో చిన్న రైస్ మిల్లు చాలా ఇబ్బందులు పడ్డాయని అది తమకు తెలియడంతో ఈసారి చిన్నా పెద్దా తేడా లేకుండా అందరికీ సమానంగా ధాన్యం అందిస్తామని హామీ ఇచ్చారు. రైస్ మిల్లర్లు గడిచిన నాలుగేళ్లలో చాలా సంక్షోభం ఎదుర్కొన్నారని తెలిపారు.

పూడికతీత పనుల పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్ సెంటర్ వద్ద మేజర్ డ్రైన్‌లలో చేపట్టిన పూడికతీత పనులను పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువల్లో పెద్ద ఎత్తున తొలగించిన పూడికను ఆయన పరిశీలించి సాధ్యమైనంత తొందరగా దీనిని బయటకు పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న పరిస్థితుల్లో తొలగించిన సిల్ట్ మరలా కాలువల్లోకి జారిపడకుండా ఈ చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో అవసరమైన అన్ని డ్రైన్‌లలో పూడికలు తొలగించి జలాలు సజావుగా ప్రవహించే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా పూడిక తొలగింపు పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న టిడిపి నాయకులు, కౌన్సిలర్లను ఎంఎల్ఎ అభినందించారు.

జిల్లా క్రీడలకు 16 మంది విద్యార్థినుల ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట

2024-25 విద్యా సంవత్సరానికి సంభందించి పెద్దాపురం నియోజకవర్గంలో జరిగిన స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల్లో సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నుంచి 16 మంది విద్యార్థినులు జిల్లాస్థాయి క్రీడాలకు ఎంపికైనట్టు పాఠశాల హెచ్ఎం యు.మీనా మాధురి తెలిపారు. అండర్ 14, అండర్ 17 విభాగాల్లో 16 మంది విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో తమ ప్రతిభను చాటిచెప్పి జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు. 800 మీటర్ల పరుగు పందెంలో ఎం.సువర్ణలత మొదటి స్థానం సాధించినట్టు చెప్పారు. జిల్లా క్రీడలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం మీనా మాధురి, వ్యాయామ ఉపాధ్యాయుని జి.శ్రీదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

దాత ఆశయం అభినందనీయం

ప్రజాశక్తి-శంఖవరం

పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉచితంగా బస్సు పాసులు క్రమం తప్పక ఇప్పిస్తున్న దాత ఆశయం అభినందనీయమని ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. గురువారం శంకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో దాత కొత్తెం నాగు సహకారంతో విద్యార్థులకు ఎంఎల్ఎ సత్య ప్రభ ఉచిత బస్ పాసులు అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఏటా రెండు మండలాల్లో గ్రామాల్లో ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 2000 మంది విద్యార్థులకు దాత నాగు సహాయం చేయడం గొప్ప విషయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పర్వత సురేష్, వెన్న శివ, బద్ది రామారావు, పాల్గొన్నారు.

'కార్తికేయ' ఆధ్వర్యాన వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గండేపల్లి

నీలాద్రిరావుపేట శివారులోని కార్తికేయ హాస్పిటల్ మూడో వార్షికోత్సవం సందర్భంగా గురువారం హాస్పిటల్‌లో జగ్గంపేట పరిసర ప్రాంతావాసులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో సుమారు 200 మంది పైగా హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా హాస్పటల్ వైద్యులు డాక్టర్ కెవిఎస్ఎన్.అవినాష్ మాట్లాడుతూ పట్టణాలకు దీటుగా జగ్గంపేట వంటి ప్రాంతంలో అత్యాధునిక పరికరాలతో ఉత్తమ వైద్య సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. కార్తికేయ హాస్పిటల్లో ఎన్‌టిఆర్ వైద్య సేవల సదుపాయం ఉందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు ద్వారా ఉచితంగా గైనిక్, పీడియాట్రిక్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ వంటి వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐఒ కూళ్ల వెంకటరమణ, డాక్టర్ సుప్రియ ఎంఎస్.గైనకాలజీ, చంటి పిల్లల డాక్టర్ అన్నపూర్ణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని తిరుగుడు మెట్ట గ్రామంలో పేకాడుతున్న నలుగురిని అరెస్టు చేశామని తాళ్లపూడి ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేశామన్నారు. వారి నుంచి రూ.2,040 నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

మద్యం స్వాధీనం : వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

యానం నుంచి ఆటో లో తరలిస్తున్న నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని స్వాధీనం చేసుకుని, వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలా సాగర్ తెలిపారు. అల్లవరానికి చెందిన గుండుపల్లి వీరబాబు ఆటోలో యానాం నుంచి మాన్షన్ హౌస్ 150 నిబ్బులు, మూడు ఫుల్, నాలుగు బీర్ బాటిల్స్ తరలిస్తున్నాడు. అయితే ముమ్మిడివరం కొండాలమ్మ చింత వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మద్యం తరలిస్తూ వీరబాబు ఆటోతో పట్టుబడ్డాడు. దీంతో ఆటోను, మద్యం ను సీజ్ చేసి వీరబాబు పై నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాణసంచా సామగ్రి స్వాధీనం

ప్రజాశకి -ఆత్రేయపురం

ఎటువంటి అనుమతులు లేకుండా బాణసంచా సామగ్రి కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులపై పోలీసులు గురువారం కేసులు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలంలోని నార్కెడిమిల్లి గ్రామ శివారు అనుమతులు లేకుండా తయారుచేసిన 2 వందల తారాజువ్వలు మరియు 5 కేజీల బొగ్గు పౌడర్ సీజ్ చేశారు. అలాగే తాడిపూడి గ్రామ శివారున ఎటువంటి అనుమతులు లేకుండా తయారుచేసిన 250 తారాజువ్వలను స్వాధీనం చేసుకునే ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు..

అత్యాచారం కేసులో వ్యక్తికి పదేళ్ల జైలు

ప్రజాశక్తి - సామర్లకోట

మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం కేసులో దోషికి రాజమహేంద్రవరం 8వ అడిషనల్ డిస్ట్రిక్స్ స్పెషల్స్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు 10 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెపినట్టు సిఐ ఎ.కృష్ణ భగవాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ సమాచారం ప్రకారం 2019లో సామర్లకోటలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో మతిస్థిమితం లేని మహిళపై దోషి అత్యాచారం చేసినట్టు తెలిపారు.

అగ్నిప్రమాదంలో కిరాణాషాపు దగ్ధం

ప్రజాశక్తి-కడియం

కడియం మండలం మాధవరాయుడిపాలెంలో ఓంశాంతి గుడి సమీపంలో గురువారం సాయంత్రం సంభవించిన అగ్ని ప్రమాదంలో కిరాణా జనరల్ స్టోర్, టీ షాప్ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇల్లు, షాపు ఒకేచోట ఉండటంతో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ప్రమాద ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో మంటలు సమీప గహాలకు మంటలు వ్యాప్తి చెందకుండా అదుపు చేయగలిగారు.

భార్య, కుమారుడు అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి- చాగల్లు

తన భార్య షేక్ షబీనా(30), కుమారుడు షేక్అర్షు(6) అదృశ్యమయ్యారని చాగల్లు మండలం దారవరం గ్రామానికి చెందిన మీరావలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈనెల 22న ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి రాలేదన్నారు. ఎక్కడా వారి ఆచూకీ దొరకలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9440796662 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

పలువురికి మంత్రి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కుందూరు గ్రామంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ పలువురు బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలోని అనిశెట్టి వీరవేణిపక్షవాతం సంభవించడంతో ఒక సంవత్సరం నుంచి మంచానికి పరిమితమైంది. ఆ కుటుంబ సభ్యులకు మంత్రి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. దీనితోపాటు ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సుంకర దుర్గాప్రసాద్‌కు చెయ్యి విరగడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మంత్రి యువకునికి రూ.10 వేల సాయాన్ని అందించారు . దీంతో పాటుగా ఒక చిన్నారి రెండేళ్లుగా చర్మవ్యాధులతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారికి రూ.10 వేల సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోని గ్రామ పెద్దలు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అప్‌డేట్ సమాచారం ఉండాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో ఎంఇఒలు, హెచ్ఎంలు, సిఆర్ఎంటిల వల్ల ఎప్పుడూ అప్‌డేటెడ్ సమాచారం ఉండాలని జిల్లా పాఠశాల విద్యా శాఖధికారి కె.వాసుదేవరావు అన్నారు. గురువారం డిఎస్ఇఒ కార్యాలయం నుంచి అన్ని మండలాల ఎంఇఒలు, హెచ్ఎంలతో దూర దృశ్య సమావేశాన్ని (వెబెక్స్)నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. స్వర్ణాంధ్ర-2047 అంశంపై జిల్లా స్థాయి పోటీలకు అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులను పంపాలన్నారు. టీచ్ టూల్ పరిశీలనలు నూరుశాతం పూర్తి చేయాలన్నారు. ప్రతి స్కూల్ ప్రొఫైల్ నిర్ణీత ప్రొఫార్మాలో పూర్తి చేయాలన్నారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్స్ పెంచేందుకు ప్రణాళిక పూర్తి అయ్యిందని, ఈ మేరకు దసరా సెలవులు పూర్తి అయ్యేసరికి గార్డెన్‌లు తయారయ్యేలా చూడాలని హెచ్ఎంలకు సూచించారు. ఈ సమావేశంలో అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్‌కుమార్, ఎంఇఒ-2 రమా రజని, హెచ్ఎంలు, సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం

- బలైపోతున్న ప్రయివేటు కార్మికులు
- రోడ్డున పడుతున్న పేద కుటుంబాలు

ప్రజాశక్తి-అమలాపురం

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపం వల్ల కింద స్థాయి ఉద్యోగుల చర్యలతో ప్రయివేటు కార్మికులు ప్రాణాలు గాల్లోనే కలిసిపోతున్నాయి. ప్రధానంగా గ్రామీణ వ్యవస్థలో విద్యుత్ శాఖ కు సంబంధించి సరఫరా విషయంలో తలెత్తే అన్ని రకాల సమస్యలకు అసిస్టెంట్ లైన్‌మాన్, లైన్ మాన్ ప్రాథమికంగా విధులు నిర్వహిస్తూ ఉంటారు. కానీ వాస్తవంగా గ్రామ స్థాయిలో పరిశీలిస్తే అందుకు విరుద్ధంగా విద్యుత్ శాఖకు సంబంధించిన మరమ్మతులు పనులు జరుగుతూ ఉంటాయి. కాని మరమ్మతులు కోసం విద్యుత్ స్తంభం పైకి ఎక్కవలసి వస్తే లైన్‌మాన్ స్తంభం పైకెక్కి విద్యుత్ సరఫరా యొక్క అంతరాయం కారణం కనుగొని సమస్య చక్క దిద్దవలసి ఉంటుంది. కానీ విద్యుత్ స్తంభం లైన్ మాన్ లు స్తంభం

సిసి టివి పుటేజీలో నమోదు అయిన విద్యుత్ స్తంభం ప్రమాద ఘటన

విద్యుత్ స్తంభం పైకి ఎక్కి పనిచేస్తున్న ప్రయివేటు విద్యుత్ కార్మికులు

ఎక్కకుండా కొంత జీతం ఇచ్చి గ్రామాల్లో ఉండే పేద కుటుంబాలకు చెందిన ప్రయివేటు వ్యక్తులను నియమించుకుని లైన్‌మాన్‌లు చేయవలసిన పనులను ప్రయివేటు సిబ్బందితో చేయించడం వలన తరచూ ఈ ప్రమాదాలు గురవుతున్నాయి. ఉన్నతాధికారులు పర్యవేక్షణా లోపంతో ఇటువంటి పనులు గ్రామస్థాయిలో జరుగుతున్నాయి. సరైన అవగాహన లేక పూర్తిస్థాయిలో శిక్షణ పొందని వ్యక్తులు స్తంభాలు ఎక్కడ వల్ల ప్రమాదాలు జరగడం వారి ప్రాణాలు కోల్పోవడం తరచూ జరుగుతోంది. దీంతో సంబంధిత కార్మికుని కుటుంబం భార్య పిల్లలుతో సహా రోడ్డున పడుతోంది. చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఎంతో కొంత ముట్టచెప్పి విద్యుత్ ఉద్యోగులు చేతులు దులుపుకుంటున్నారు. ఇటువంటి సమయంలో కూడా విద్యుత్ ఉన్నతాధికారులు సదరు ఉద్యోగులపై చర్యలు చేపట్టకపోవడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

ఇటీవల ముమ్మిడివరం మండలం అన్నం పల్లి టోల్ గేట్ వద్ద విద్యుత్ సరఫరా లో సమస్య వస్తే స్థానిక లైన్ మాన్ స్తంభం ఎక్కకుండా ప్రయివేటు కార్మికుడు మోర్త సాయిరాం కుమార్ ను విద్యుత్ స్తంభం ఎక్కడం తో జరిగిన ప్రమాదంలో సాయిరాం కుమార్

ఇటీవల జరిగిన ఘటనలో మృతి చెందిన సాయిరాంకుమార్

ప్రమాదవశాత్తు మతి చెందాడు. గతంలో ఇదే లైన్ మాన్ వల్ల సుమారు నాలుగు సంవత్సరాల క్రితం కొమరగిరి నందు ఒక ప్రయివేటు కార్మికుడు చనిపోయాడు. కొందరు లైన్ మాన్ లు అయితే బదిలీలు కూడా లేకుండా ఒకే చోట పనిచేయడం విద్యుత్ శాఖ ఉన్నతాధికారి అండదండలతో సరిగా విధులకు హాజరు కాకుండా ప్రయవేటు కార్మికులతో విద్యుత్ శాఖ కు సంబంధించిన పనులు చేయించి వచ్చిన జీతంలో వారికి కొంత మొత్తం చెల్లించడం అందరికీ తెలిసిన విషయమే. ఈ లైన్ మాన్ లు వల్ల ఇంకెవరికి ఇటువంటి ప్రాణహాని కలగకుండా ఉండాలి అంటే అదికారులు రాజకీయ ప్రలోభాలకి తలవంచకుండా చర్యలు చేపట్టాలని బాధితులు కోరుకుంటున్నారు. మోర్త సాయిరాం కుమార్(42) ఇతనికి భార్య ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు..ప్రతిరోజు కూలి పనులకు వెళ్లి, విద్యుత్ లైన్ మాన్ కూడా ఉండి కంప్లైంట్ చేసుకుంటూ జీవనాధారం సాగిస్తే సాధారణ సగటు మనిషి ఈ కుటుంబానికి ఆర్థికంగా భార్య, పిల్లలను ఆదుకోవలసిన అవసరం ఉంది. తరచూ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టవలసిన బాధ్యత ఉన్నత అధికారులపై ఉంది.

హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌పై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంక్షేమ శాఖల అధికారులు, వైద్యాధికారులతో సమావేశం నిర్వహించి హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం రూపకల్పన, అమలు విధానాలపై జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐసిఐసిఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలు, అనాథాశ్రమాలు సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు హెల్త్ ఇన్సూరెన్స్ గా రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ప్రమాద సమయం గోల్డెన్ అవర్లో వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల అనాథ ఆశ్రమాలు, సంక్షేమ వసతి గహాలులో పాము కాట్లు, ఫుడ్ పాయిజన్ వంటి ప్రమాదాలు తరచుగా సంభవిస్తున్న నేపథ్యంలో సంబంధిత సంక్షేమ అధికారులు ప్రధానోపాధ్యాయులు వారి జేబు నుంచి నిధులు చెల్లించకుండా హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ కొరకు ఐసిఐసిఐ లాంబార్డ్ ప్రతినిధులతో ఒప్పందం కుదిరిందనిస్పష్టంగా చేశారు. అదేవిధంగా ఇటీవల కాలంలో ప్రభుత్వ ప్రవేట్ ఆసుపత్రులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకే ప్రతి ఆసుపత్రికి ముఖ్యంగా క్యాజువల్ వార్డు సిసి కెమెరాలు అమర్చి త్వరలో దానికి కలెక్టరేట్ నందు నెలకొల్పనున్న కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసి స్టోరేజీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రుల డేటాను ఆయా పరిధిలోని పోలీస్ స్టేషనులకు మ్యాపింగ్ చేయాలని ఆయన సూచించారు. కాంటాక్ట్ నెంబర్లను సేకరించాలని తెలిపారు. తదనుగుణంగా ఎటువంటి ఉల్లంఘనలు దాడులు జరిగిన తెలుసుకునేందుకు ఆధారాలు స్పష్టంగా లభ్యమవుతాయన్నారు. అదేవిధంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్లు వివరాల మ్యాపింగ్ చేస్తూ వివరాలు కూడా తీసుకోవాలని ఆయన సూచించారు. దాడులు అక్రమాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం ఏ విధమైన చర్యలు తీసుకుంటామో ఆయా వివరాలు సెక్షన్లతో పోస్టర్లను కూడా ముద్రించి ప్రదర్శించాలని ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న సీసీ కెమెరాలు స్క్రీనింగ్తో సక్రమంగా పనిచేసే విధంగా, స్టోరేజ్ ఉండే విధంగా కూడా చర్యలు చేపట్టాలన్నారు. వైద్యులు కూడా జవాబుదారీతనంతో వైద్య సేవలు అందించాలని సామాజిక మాధ్యమాలలో ఎటువంటి ప్రతికూల వార్తలకు తావు ఇవ్వకుండా అంకితభావం క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. పోలీసులు నైట్ పెట్రోలింగ్ బీట్ లో ఆసుపత్రులను సందర్శించేందుకు మ్యాపింగ్ విధానం దోహదపడుతుందన్నారు. జరుగుతున్న అక్రమాలపై అవసరమైన సందర్భాలలో మెడికల్ లీగల్ కేసులు బనయించాల్సి ఉంటుందన్నారు. ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ కొరకు అన్ని సంస్థల్లో కలిపి 7,500 మంది ఉన్నారని ఆయన తెలిపారు. ఐసిఐసిఐ లాంబార్డ్ వారు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపు కొరకు గ్రూపు గుర్తింపు కార్డులు జారీ చేస్తారని స్పష్టం చేశారు. అక్టోబర్ రెండు నాటికి అంగన్‌వాడీలు, ఆసుపత్రులు, ఆశ్రమ పాఠశాలలు, అనాథాశ్రమాలు మ్యాపింగ్ సిసి కెమెరాలు అమరిక ప్రక్రియలు, గోడ పత్రిక రూపకల్పనతో నివేదికలను రూపొందించాలన్నారు. జిల్లా ఎస్‌పి బి. కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని అత్యవసర వైద్య సేవలు మ్యాపింగ్ కూడా ప్రత్యేకంగా రూపొందించాలని అన్ని సిసి టీవీ కెమెరాలు నిత్యం పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ స్పందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమం లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు మూర్తి, శర్మ, డిసిహెచ్ఎస్ కార్తీక్, డిఎం అండ్ హెచ్ఒ దుర్గారావు దొర, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి పి జ్యోతిలక్ష్మి దేవి ఐసిడిఎస్ అధికారులు విజయ్ శ్రీ, రమణి, ఉమా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇవిఎంల గొడౌన్ల భద్రతకు చర్యలు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వివిప్యాట్ల గోదాముల భద్రతకై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఎన్నికల రెవెన్యూ సిబ్బంది తదితర విభాగాల అధికారులను ఆదేశించారు. ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల మూడో అంతస్తు నందు ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వివి ప్యాట్లను భద్రపరిచిన గొడౌన్‌ను కలెక్టర్ రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం గొడౌన్‌ను తనిఖీ చేశారు. ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడతున్న అన్ని చర్యలను పరిశీలించి, అధికారు లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ప్రతి త్రైమాసికానికి సం బంధించి ఇవిఎం, వివి ప్యాట్ గొడౌన్‌ను తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపి స్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజ కీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలిస్తామని కలెక్టరు వివరించారు. ఈ కార్యక్ర మంలో రాజకీయ పార్టీల తరపున ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్డి నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకష్ణ, ముమ్మిడివరం తహశీల్దార్ ఎంవి.సుబ్బలక్ష్మి, ఆర్ ఐ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్‌పి కృష్ణారావు

పైప్ లైన్ల లీకేజీలు అరికట్టేందుకు చమురు సంస్థలు చర్యలు చేపట్టాలి

జిల్లాలో చమురు సహజ వాయు వు నిక్షేపాలను వెలికి తీస్తూ సరఫరా చేస్తున్న సంస్థలైన గ్యాస్ అథారి టీ ఆఫ్ ఇండియా, చమురు మరియు సహజ వాయుల సంస్థ, కెయిన్ ఎనర్జీ వేదాంత తదితర సంస్థలకు సంబంధించిన పైప్ లైన్లకు లీకేజీలను గుర్తించి వెంటనే అరికట్టే దిశగా చమురు సంస్థలు, జిల్లా అగ్నిమా పక స్పందన సంస్థలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. గురువారం గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు జిల్లా అగ్నిమాపక స్పందన సంస్థ అధికారులతో స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు సమావేశం నిర్వహించి చమురు సహజ వాయు వుల వనరుల లభ్యత ప్రాంతాలు వాటిక అనుబంధంగా ఏర్పాటు చేసిన గ్యాస్ పైప్ లైన్లు, ఇంటర్మీడియట్ స్టేషన్లు, గ్యాస్ వినియోగించే కంపెనీలు, గ్యాస్ లీకేజీ లు నివారణపై తీసుకుం టున్న చర్యలు గూర్చి ఆరా తీశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో ఉన్న అన్ని చమురు గ్యాస్ నిక్షేపాలను వెలికి తీసి సరఫరా చేస్తున్న సంస్థలు ఆయా పైప్ లైన్లను మ్యాపింగ్ చేసి జిల్లా అగ్నిమాపక స్పందన సంస్థల స్టేషన్లో కూడా అందించాలని లీకేజీ సందర్భంలో ఫిర్యాదు అందిన వెంటనే ఆ యొక్క ప్రాంతాలను సులభతరంగాగుర్తించి గ్యాస్ మంటలను త్వరితగతిన అదుపులోకి తెచ్చేందుకు వీలుగా ఈ మ్యాపింగ్ ఉపకరిస్తుందన్నారు. గ్యాస్ చమురు సంస్థలు వారి జంక్షన్ పాయింట్లు ఇంటర్మీడియట్ స్టేషన్లో తదితర లీకేజ్ ఏర్పడడానికి అవకాశం ఉన్న స్పాట్లను మ్యాపింగ్ చేస్తూ నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఒక కాపీని అగ్రిమాపక స్పందన సంస్థకు తప్పని సరిగా అందించాలని ఆయన స్పష్టం చేశారు. పైప్ లైన్లు లీకేజీ సమ స్యలు ఉత్పన్నం కాకుండా నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు ఈ కార్యక్ర మంలో జిల్లా అగ్నిమాపక విపత్తు స్పందన అధికారి ఎన్.పార్థసారథి, గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా సంస్థకు చెందిన సీనియర్ మేనేజర్ సుందర్ కుమార్, సీనియర్ ఫైర్ సేఫ్టీ అధికారి అభిషేక్ తదిత రులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక పరిశుభ్రతకు చర్యలు

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని చెముడులంక శ్మశాన వాటిక శుభ్రతకు మాజీ ఎంపిటిసి సభ్యుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ డిసి ఛైర్మన్ నాగిరెడ్డి వెంకటరత్నం ఆధ్వర్యంలో శుభ్రతకు చర్యలు గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిసిన రెండు నెలలుగా తుపానులు, భారీ వర్షాలతో శ్మశాన వాటికలో వివిధ చెట్లు, తుప్పలు పెరిగి అడవిని తలపించేలా తయారయ్యిందన్నారు. అందులోనికి వెళ్లడానికి కష్టంగా ఉందని ఈ మేరకు పలువురు తమ దృష్టికి తీసుకురాగా వాటిని తొలగించేందుకు జెసిబి వినియోగించవలసి వచ్చిందన్నారు. దాని సాయంతో పనులు పూర్తి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి రామకష్ణ, కూటమి నాయకులు నాగిరెడ్డి సత్యానందం, గుండుమల్ల రాంబాబు, శిరంగుల సతీష్, నాగిరెడ్డి శ్రీను, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పనులు ప్రారంభించి మాట్లాడుతున్న వెంకటరత్నం

లడ్డూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ ఆలయంలో లడ్డు ప్రసాదం నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించామని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ అన్నారు. ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ఇటీవల లడ్డు ప్రసాదం తనిఖీ చేసి నాణ్యమైన నెయ్యి వాడాలని ఆదేశించడంతో ఇంతవరకు వాడిన రైతు డైయిరీ నెయ్యిని నిలిపివేచి విశాఖ డైయిరీ నెయ్యిని వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2023- 24 లో 4,92,264 లడ్డూలు విక్రయించామని వీటి తయారీలో 5,724కిలోల నెయ్యి వాడమన్నారు

పోస్టాఫీసు ప్రహరీ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నిబంధనలకు విరుద్ధంగా పోస్టాఫీసు ప్రహరీ నిర్మాణం

ప్రజాశక్తి-రాజోలు

స్థానిక ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న పోస్టు ఆఫీసు ప్రహరి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చశ్శారు. దీంతో గురువారం రాజోలు ఇంఛార్జి తహశీల్దార్ మృత్యుంజయరావు అక్కడికి వచ్చి పోస్టాఫీసు భవన నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రహరి నిర్మాణం పంచా యతీ రోడ్డును ఆక్రమణ చేసి నిర్మిస్తున్నారని దీనివలన వల్ల తాగునీటి పైప్ లైన్, డ్రెయిన్ నిర్మాణం, వాహనాల పార్కింగ్ కు విఘాతం కలిగే ప్రమాదం ఉందని స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా స్థలాన్ని సర్వే చేసే వరకు ప్రహరి నిర్మాణం నిలుపుదల చేయాలని అధికారులు ఆదేశించినా కాంట్రాక్టర్ దౌర్జన్యం గా పనులు చేపదుతున్నాడని స్థానిక వార్డు సభ్యుడు దారపురెడ్డి బాబ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా నిర్మించిన పిల్లర్లు తొలగించక పోతే కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు. అదే ప్రాంగణంలో ట్రెజరీ నూతన భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం కేటాయి ంచిన స్థలాన్ని కూడా ఆక్రమణ చేసి పోస్టు ఆఫీసు భవనం నిర్మిస్తున్నారని ట్రెజరీ ఉద్యోగులు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆక్రమణకు గురైన తమ స్థలాన్ని ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహ శీల్దార్ ఎ.శ్రీనివాస్, కూటమి నాయకులు సూరిశెట్టి శ్రీను,నామన షణ్ముఖ్, రేఖపల్లి శ్రీను,అడబాల విజయ్,కడలి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక బదిలీలపై సర్వేయర్ల ఆవేదన

ప్రజాశక్తి-కాకినాడ

ఏ విధమైన ముందస్తు ప్రకటనా లేకుండా అకస్మాత్తుగా 30 మంది కాకినాడ జిల్లా గ్రామ సర్వేయర్లను అంబేద్కర్ కోనసీమ జిల్లాకు బదిలీ చేయడం పట్ల గ్రామ సర్వేయర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలని వారు ఎపి సర్వే ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి వి.సురేష్ కోరారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కాకినాడ జిల్లాలోని 20 మండలాల నుంచి 30 మంది గ్రామ సర్వేయర్లులను బదిలీ చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గురువారం జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ మీనాకు వినతి పత్రం ఇచ్చారు. వారికి సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ మెంబర్ పలివెల వీరబాబు మద్దతు తెలిపారు.

మందుల నిమిత్తం సేవాదళ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కరప

దీర్ఘకాల వ్యాధితో బాధపడుతున్న ఒక యువకునికి మందులు కొనుగోలు చేసుకునే నిమిత్తం జన సేవాదళ్ సేవా సమితి ఆర్థిక సహాయం చేశారు. తాళ్లరేవు మండలం జి.వేమవరం గ్రామానికి చెందిన పుణ్యమంతుల శరత్ కుమార్‌కు రూ.20 వేలు అందశారు.

'ఆచార్య' విద్యార్థికి రంగరాయలో సీటు

ప్రజాశక్తి-కాకినాడ

దినేష్‌ను అభినందిస్తున్న డైరెక్టర్ బివిడి.ప్రసాద్

స్థానిక వెంకట నగర్ ఆచార్య జూనియర్ కాలేజ్ అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థి పులుగు దినేష్ కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ సాధించడం చాలా సంతోషంగా ఉందని కాలేజ్ డైరెక్టర్ బివిడి.ప్రసాద్ విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. పిఠాపురం మండలం వేమవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కుమారుడు ఇంత గొప్పగా చదువుకొని కాలేజీకి మంచి పేరు తీసుకు వచ్చినందుకు ఆ విద్యార్థికి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ రాజమండ్రి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 41/2016, O.S. 475/2015

Between:

ఎద్దుమాటి వెంకటేశ్వరరావు, S/o. సింహాచలం, హిందూ, వయస్సు 45 సం॥లు, R/o. D.No. 12-12-18/1, బత్తినవారి వీధి, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. ...DHr

మరియు

జుత్తుక కృష్ణ, S/o. సూర్యనారాయణ @ సూరి, హిందూ, వయస్సు 54 సం॥లు, R/o. డోర్ నెం. 12-11-15, బోడపాటి వారి వీధి, ఆర్యాపురం మధ్య వీధి, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. ...JDr

పై నెంబరు E.P. గ్రంథంలో యిస్తిహారు షెడ్యూలు దాఖలా JDr కి చెందిన ఆస్తిని **ది. 14-10-2024వ తేదీన పై కోర్టులో శ్రీ కోర్టు వారు ఉదయం 10.30 ని॥లకు** లగాయత్తు వేలం వేయుదురు. ఆసక్తి కలవారు హాజరై పాడుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

East Godavari District, Rajahmundry Municipal Corporation, Rajahmundry Sub-Registry, Rajahmundry, Aryapuram, Daba House bearing Door No. 12-11-15, T.S. No. 126/2 in an extent of 30.60 sq.yds of site bounded by:

EAST: 22'-6" B-Item House Portion
SOUTH: 12'-3" Joint Land.
WEST: 22'-6" Chukka Sanyasi Property.
NORTH: 12'-3" Juttuka Apparao Property.

DHR విలువ: రూ. 5,00,000/-
అమీనా విలువ : రూ. 6,00,000/-
మార్కెట్ విలువ: రూ. 7,97,400/-
JDr విలువ: ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

పి.నందకిషోర్, అడ్వకేట్
డో.నెం. 12-14-21, ఆర్యాపురం
రాజమండ్రి రాజమండ్రి
తేది:26-09-24 సెల్: 9848455784

భీమేశ్వరుని హుండీల ఆదాయం రూ.36 లక్షలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ లోని భీమేశ్వర స్వామి దేవస్థానం హుండీలను గురువారం లెక్కించారు. 54 రోజులకు హుండీల ద్వారా రూ. 38,08,336 ఆదాయం సమకూరినట్లు దేవస్థాన ఇఒ, సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రాపురం ఆలయ తనిఖీదారు బాలాజీ రాంప్రసాద్ అర్చకులు దేవస్థానం సిబ్బంది ,సేవా సిబ్బంది, స్థానికులు ఆళ్ల బుజ్జి నవీన్, కర్ర నాగేశ్వరరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

తీడ ఆది దుర్గాప్రసాద్, S/o. తీడ నరసింహారావు, డో.నెం. 80-19-8/6, ఆనాల వెంకట అప్పారావు రోడ్డు, శ్రీరామ్ వీధి, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నాయొక్క **ఒరిజినల్ దస్తావేజు నెం. 9815/2012, Dt. 01-10-2012, SRO, రాజానగరం** నెంబరు గల దస్తావేజు ది. 15-9-2024వ తేదీన నేను రాజమండ్రి గోకవరం బస్టాండ్ నందు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా గోకవరం బస్టాండ్ వద్ద పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

తీడ ఆది దుర్గాప్రసాద్
డోర్ నెం. 80-19-8/6,
ఆనాల వెంకట అప్పారావు రోడ్డు, శ్రీరామ్ వీధి
రాజమండ్రి, తూ॥గో॥జిల్లా, సెల్: 9948141636

ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట, గణపతి నగరం, డోర్ నెం. 18-9-16 కు చెందిన కరణం కామేశ్వరరావు గారి భార్య కరణం పద్మావతి కు చెందిన కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, వెంకటకృష్ణ రాయపురం గ్రామంలో సర్వే నెం. 30, 31లో 0-50 సెంట్లు భూమికి చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం. 2693/1994, ది. 02-01-2024 నాడు సామర్లకోటలో స్టేట్ బ్యాంక్‌కు వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాను.

కరణం పద్మావతి, W/o. కామేశ్వరరావు
డోర్ నెం. 18-9-16, గణపతి నగరం,
సామర్లకోట, కాకినాడ జిల్లా
సెల్: 99481 21878

ప్రకటన

కీ॥శే॥ చదువుల కోటయ్య శాస్త్రి (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, సన్నవిల్లి గ్రామ కాపురస్తులు చదువుల కోటయ్య శాస్త్రి, S/o. బసవ శంకరయ్య (లేటు) గారి కుమారుడు చదువుల నాగలింగ శాస్త్రి గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తండ్రి చదువుల కోటయ్య శాస్త్రి గారు సన్నవిల్లి గ్రామంలో మా ఇంటి వద్ద 13-01-1989 సం॥రంలో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: **చదువుల నాగలింగ శాస్త్రి**
S/o. కోటయ్య శాస్త్రి
డోర్ నెం. 2-54, సన్నవిల్లి గ్రామం
ఉప్పలగుప్తం మండలం, సెల్: 7893396879

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమిషన్ గారి కోర్టు, కానూరు, విజయవాడలో

F.A. No. 214 / 2024

(కాకినాడ జిల్లా వినియోగదారుల ఫోరమ్ కాకినాడ వారి ఫైలు CC.No.50/2023)

బిట్వీన్:

M/S.న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్,రిప్. బై ఇట్స్ సీనియర్ డివిజినల్ మేనేజర్,కాకినాడ.

...అప్పిలెంట్/ఆపోజిట్ పార్టీ

మరియు

నందూరి వెంకట సుబ్బారావు. ...రెస్పాండెంట్/కంప్లైనెంట్ టు,

నందూరి వెంకట సుబ్బారావు, తండ్రి. యన్.వి.రామకృష్ణ శర్మ, నివాస డోర్.నెం.3-19-17/1, కన్నయ్య కాపునగర్, కాకినాడ.

పైనెంబరు అప్పీలు పిటీషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు పైస్టేట్ కమీషన్/శ్రీకోర్టువారి ద్వారా, నోటీసు పంపించిననూ మీకు ముట్టనందున ఈ పేపర్‌ప్రకటన ద్వారా నోటీసు చేయ వలసినదిగా పైకోర్టు/స్టేట్‌కమీషన్ వారు ఆర్డరువేస్తూ **ది.14-10-2024**కి వాయిదావేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ అడ్వకేటు ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీపరోక్షమందు విచారించి తీర్మానించ బడును. వాయిదా తేది.14-10-2024.

గాదె ఎరుకల రెడ్డి, అప్పిలెంట్ తరపు న్యాయవాది
బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9848349516

మహారాజశ్రీ తణుకు నాల్గవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు

A.S.No.16/2024

Between:

M/S Union Bank Of India Peravali Branch, (Erst Andhra Bank) rep by its Manger Peravali.

...Appellant /Plaintiff

AND

Gudivada Srinivasa Rao

...Respondent /Defendant

TO: Gudivada Srinivasa Rao, S/o. Bhaskara Rao, D.No.2-91/1, Peravali, Peravali Mandal, East Godavari District.

పై నెంబరు గల Appeal లో Appellant /Plaintiff కోర్టు ద్వారా మీకు నోటీసును పంపించి ఉన్న మీరు తీసుకోకుండా ఎవైడ్ చేస్తున్నందున సబ్స్ట్యూట్ సర్వీసు ద్వారా నోటీసు మీకు తెలియపరుచున్నందున మీరు పై నెంబరు పిటీషను వాయిదా **ది.01-10-2024వ తేదీన ఉదయం గం॥10:30 ని॥కు స్వయంగా గాని, లేదా మీ తరుపున అడ్వకేట్ గారు ద్వారా గాని కోర్టుకు హజరై తమ ఆక్షేపణలు తెలియపరుచుకొనవచ్చును.** లేని ఎడల సదరు గౌరవ న్యాయస్థానం వారు ఏకపక్షంగా తీర్మానము చేయుదురు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కామన మునిస్వామి,
తణుకు, అడ్వకేట్, తణుకు.
ది.20-9-24. సెల్: 94414 47403